అధికారుల నిర్ణయంపై పునః సమీక్షించాలి

పీఆర్టీయూ రంగారెడ్డిజిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేశవులు, రాజిరెడ్డి

షాబాద్, సెప్టెంబర్ 21 : విద్యాశాఖ డైరెక్టరేట్ నుంచి విడుదలైన వర్క్ అడ్జస్ట్మెంట్ ప్రొసీడింగ్‌పై పునః సమీక్షించాలని పీఆర్టీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్ర ధాన కార్యదర్శులు కేశవులు, సత్తారి రా జిరెడ్డి తెలిపారు. శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాలల్లో అసంబద్ధమైన నిర్ణయాల వల్ల వి ద్యావ్యవస్థ కుంటుపడుతుందన్నారు. ఒక ఉపాధ్యాయుడు మండలం నుంచి, జిల్లా నుంచి వస్తున్న సమాచారం క్రోడీకరించి ఆన్‌లైన్ వర్క్ లో బిజీగా ఉంటున్నారన్నారు. 60 మం ది పిల్లలకు బోధ న ఎలా జరుగుతుం దో అధికారులే ఆ లోచించాలన్నారు. అప్పర్ ప్రైమరీ స్కూ ళ్లల్లో ప్రతి సబ్జెక్టుకు ఒక టీచర్ ఉండాల్సిందేనన్నారు. కొన్ని పాఠశాలల్లో అవసరానికి మించి ఉపాధ్యాయులున్నారని, వారిని పక్క పాఠశాలల్లో డిప్యుటేషన్ వేయడం స్వాగతిస్తున్నట్లు చెప్పారు. కొద్ది రోజుల్లోనే నూతన ఉపాధ్యాయుల నియామకం డీఎస్సీ ద్వారా అవుతుందని, ఆలస్యం అవుతుందని అధికారులు భావిస్తున్నట్లయితే అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను ఇవ్వాలన్నారు. ప్రతి సారి అన్యాయానికి గురవుతున్నది ఎస్జీటీ లేనని, కావున ఎస్జీటీల పక్షాన వారి ప్రతి డిమాండ్ సాధన ఉద్యమంలో పీఆర్టీయూ వెన్నంటే ఉంటుందన్నారు.

ఐసీడీఎస్ ద్వారా అనుబంధ పోషకాహారం

జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి

వికారాబాద్, సెప్టెంబర్ 21 : ఐసీడీఎస్ సీన్ స్కీం ద్వారా అనుబంధ పోషకాహార అందించేందుకు కృషి చేస్తున్నామని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి తెలిపారు. శనివారం మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, హెల్త్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ' జిల్లా స్థాయి మాతా, శిశు సంరక్షణ పిల్లల పోషణ, పిల్లల్లో తీవ్రమైన పోషకాహార లోపం' అంశంపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలు కింది స్థాయికి వారికి తీసుకెళ్లి పిల్లల్లో అతి తీవ్ర, తీవ్ర లోప పోషణ లేకుండా చేయడమే కాక ఐసీడీఎస్ సీన్ స్కీం ద్వారా అనుబంధ పోషకాహార కార్యక్రమం అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. జిల్లాలో 0-5 ఏండ్ల వారి సాధారణ ఎదుగుదలకు చేరుకోవడంలో పోషణకు అడ్డంకిగా మారిందని తెలిపారు. లోపాలను రూపుమాపడానికి ప్రభుత్వం అనుబంధ పోషకాహారం అమలు చేయడం జరుగుతుందన్నారు. దీని కోసమే మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కృషి చేస్తుందని వివరించారు. అంగన్‌వాడీ కేంద్రం వారీగా గుర్తించబడిన, అతి తీవ్ర పోషణ లోపం, తీవ్ర పోషణ లోపం పిల్లల జాబితాను రూపొందించి, అటువంటి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి ప్రత్యేకమైన ఆహారం, బాలామృతం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. సప్లిమెంటరీ సూపర్ విజర్స్ ఫీడింగ్ ప్రోగ్రాం ద్వారా పోషణ లోపం ఉన్న పిల్లల్ని గుర్తించడం జరుగుతుందన్నారు. అతి తీవ్ర పోషణ లోపం, తీవ్ర పోషణ లోపం తక్కువ బరువున్న పిల్లలుగా వర్గీకరించడం ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. సప్లమెంటరీ న్యూట్రిషన్ ఇవ్వడం, అనుబంధ పోషకాహారం ఇవ్వడం అతి తీవ్ర పోషణ లోపం ఉన్న పిల్లల్ని ఎన్ఆర్‌సీ సెంటర్‌కి రిఫర్ చేయడం జరుగుతుందని తెలియజేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ కన్సల్టెంట్ (ట్రైనర్ గా) నరసింహారావు మాట్లాడుతూ.. పిల్లల్లో ఎత్తు బరువు , రక్తహీనత నివారించడానికి ఎవరైతే పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న పిల్లలకి గుర్తించడం, వారికి అనుబంధ పోషకాహారం ఇచ్చే విధంగా కృషి చేయాలని అన్నారు. పిల్లల్లో ముఖ్యంగా ఐదు అంశాలపై అవగాహన కల్పించాలని అందులో న్యూట్రిషన్, హెల్త్, వాటర్ ఐజినిక్ ఎన్విరాన్మెంట్, డొమెస్టిక్ వైలెన్స్ పై అంశాలు పిల్లలు ఎదుగుదల లో ప్రభావితం చేస్తాయని పేర్కొన్నారు.

పోషకాహార లోపం తగ్గించడానికి బాలామృతం ప్లస్

పిల్లల్లో పోషకాహార లోపం తగ్గించడానికి బాలామృతం ప్లస్ ఉపయోగపడుతుందని ఇదే విషయమై పిల్లల తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ఆరు నెలల నుంచి 59 నెలల మధ్య వారికి పోషకాహారం, సరైన వైద్యం అందించడం ద్వారా పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకాహారం పిల్లలకు అనారోగ్యాల గురికాకుండా బలవర్ధక ఆహారం ద్వారా పిల్లల్లో గ్రోత్ ఎదుగుదలను పెంచే విధంగా కృషి చేయవచ్చు అన్నారు. కార్యక్రమంలో ట్రైనర్‌గా(కన్సల్టెంట్) ప్రశాంతి, మహిళా శిశు సంక్షేమ శాఖ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ కాంతారావు, ప్రవీణ, మెహ్రున్నిసా, వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ డీఎం హెచ్ ఓ, సీనియర్ అసిస్టెంట్స్ జహీరోద్దీన్ , రాములు, హెల్త్ సూపర్‌వైజర్స్, ఏఎన్ఎంలు, రాష్ట్రీయ బాల్ స్వాస్థ్య కార్యక్రమం,ఐసిడిఎస్ సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు.



వికారాబాద్, సెప్టెంబర్ 21 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను క్రషర్స్ అసోసియేషన్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు చైతన్య శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు జిల్లాకు సంబంధించిన పలు విషయాలపై చర్చించారు.

శేఖర్ గుప్తా కుటుంబానికి మాజీ ఎంపీ పరామర్శ



శేఖర్ గుప్తా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ సంతోష్‌రావు

మర్పల్లి, సెప్టెంబర్ 21: మర్పల్లి మాజీ పీఏసీఎస్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రభాకర్ గుప్తా తమ్ముడు శేఖర్ గుప్తా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం దశదిన కర్మ సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ రావు, మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బాలమల్లు, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌తో కలిసి మర్పల్లిలోని శేఖర్ గుప్తా ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. అదేవిధంగా.. దామస్తాపూర్ మాజీ సర్పంచ్ జైపాల్‌రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి వెంట మాజీ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుభప్రద్ పటేల్, మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు అశోక్, ప్రధానకార్యదర్శి రాచయ్య, నాయకులు గోపాల్ రెడ్డి, గౌస్, గఫార్, మిత్ర, ఖాజా, సోహెల్, వికాస్, పవన్, పాండు ఉన్నారు.

పరామర్శించిన స్పీకర్ ..

మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో శేఖర్ గుప్తా మృతి చెందగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మండల నాయకులతో కలిసి శేఖర్ గుప్తా ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మర్పల్లిలో మండల నాయకులతో మాజీ ఎంపీ సంతోష్‌రావు

ఆర్టీసీ సిబ్బందిపై దాడిచేస్తే కఠిన చర్యలు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 21 (నమస్తే తెలంగాణ) : ఉస్మానియా యూనివర్సిటీ వై జంక్షన్ వద్ద శుక్రవారం దుండగుల దాడిలో గాయపడిన కుషాయిగూడ డిపో డ్రైవర్ ధరావత్ గణేశ్‌ను తార్నాక ఆసుపత్రిలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ శనివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితితో పాటు దాడి జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. గాయపడిన డ్రైవర్‌కు ఆర్టీసీ పూర్తిగా అండగా ఉంటుందని, ఈ విషయంలో ఎలాంటి ఆందోళన చెందొద్దని భరోసా కల్పించారు. డ్రైవర్‌కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.

అఫ్జల్‌గంజ్ నుంచి ఘట్‌కేసర్‌కు వెళ్తున్న రూట్ నెంబర్ 231/1 మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులో విధులు నిర్వర్తిస్తున్న డ్రైవర్ గణేశ్‌పై దుండగులు విచక్షణరహితంగా దాడి చేశారని సజ్జనార్‌కు తెలిపారు. డ్రైవర్ గణేశ్‌కు తీవ్రగాయాలవడంతో అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయారని వివరించారు. ఈ ఘటనలో డ్రైవర్‌ది ఎలాంటి తప్పులేదని బైక్‌లపై వచ్చి ఉద్దేశపూర్వకంగా దుండగులు దాడికి పాల్పడ్డారని సజ్జనార్ తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి దుండగులపై 109, 132, 352, 351(2) సెక్షన్ల కింద కే సు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. ఐదుగురు దుండగులను శనివారం అరెస్ట్ చేసినట్టు చెప్పారు. ప్రజల మధ్య విధులు నిర్వర్తించే ఆర్టీసీ సిబ్బందిపై దాడిచేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. డ్రైవర్‌ను పరామర్శించిన వారిలో జాయింట్ డైరెక్టర్ అపూర్వ రావు, తార్నాక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శైలజామూర్తి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, ఆసుపత్రి ఓఎస్డీ సైదిరెడ్డి, సికింద్రాబాద్ ఆర్ఎం ఖుర్షోషా ఖాన్, డిప్యూటీ ఆర్.ఎంబీ రెండ్డి, డిపో మేనేజర్ మహేశ్ కుమార్ ఉన్నారు.

నాణ్యమైన ఆహార ఉత్పత్తులు కావాలి

మొక్క నాటి నీరు పోస్తున్న వ్యవసాయ శాఖ సలహాదారు, మాజీ స్పీకర్ పోచారం

కడ్తాల్, సెప్టెంబర్ 21 : సేంద్రియ వ్యవసాయంతో నాణ్యమైన ఆహార ఉత్పత్తులను సాధించాలని వ్యవసాయ శాఖ సలహాదారు, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం అన్మాస్‌పల్లిలోని ఎర్త్‌సెంటర్, మహీధర ఫార్మార్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారి వార్షిక సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి, పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి నర్సింహారెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, సీజీఆర్ చైర్మన్ లీలమ్మ, మహీధర డైరెక్టర్ ఉపేందర్‌రెడ్డి, మాజీ విశ్రాంత ఉద్యోగులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పోచారం మాట్లాడుతూ.. రైతులు, వినియోగదారులను అనుసంధానం చేస్తూ మహీధర ప్రొడ్యూసర్ సంస్థ ముందుకెళ్తుందన్నారు. కాలానికి అనుగుణంగా పంట సాగు చేసి లాభాలు పొందాలని, రసాయనాల వాడాకాన్ని తగ్గించాలని సూచించారు. పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి నర్సింహా రెడ్డి మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు సీజీఆర్ సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. పాలం పనులు చేసే వారి సంఖ్య తగ్గిపోతుందని, శాస్త్రవేత్తల ఆలోచనలు, పారిశ్రామికవేత్తల విధానాలతో వ్యవసాయాన్ని లాభాదాయకంగా చేసే విధంగా కృషి చేయాలన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ.. రైతులు సేంద్రియ పద్ధతులతో పంటలు సాగు చేయాలని తెలిపారు. వాణిజ్య పంటలను సాగు చేసే విధంగా రైతుల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. మాజీ అడ్వకేట్ జనరల్ ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ.. రైతులకు లాభాలు వచ్చే విధంగా పంటల సాగుపై అవగాహన కల్పించాలని తెలిపారు. సీజీఆర్ సంస్థ రూపొందించిన అన్నదాతా.. రైతన్నా పాటల సంకలనాన్ని ఆవిష్కరించి, ఎర్త్ సెంటర్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో జమ్ము కశ్మీర్ మాజీ డీజీపీ భూపాల్‌రెడ్డి, సీజీఆర్ వ్యవస్థాపకుడు లక్ష్మారెడ్డి, ఉద్యానవ మాజీ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, వ్యవసాయ విశ్వ విద్యాలయం మాజీ డైరెక్టర్ రాజిరెడ్డి, మాజీ ప్రొఫెసర్ విష్ణువర్ధన్‌రెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్త ఎల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, హన్మా నాయక్, బీచ్చానాయక్, వెంకటేశ్, లక్ష్మయ్య, జహంగీర్ అలీ, శేఖర్‌గౌడ్, లక్ష్మణ్‌నాయక్, శంకర్, మహేశ్, మహీధర సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఏకాగ్రతతో పూజిస్తే ప్రశాంతత

పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న చిలుకూరు బాలాజీ అర్చకులు రంగరాజన్

మొయినాబాద్, సెప్టెంబర్ 21 : ఏకాగ్రతతో భగవంతుడిని పూజిస్తే ప్రశాంతత లభిస్తుందని చిలుకూరు బాలాజీ ఆలయ అర్చకులు సీఎస్ రంగరాజన్ అన్నారు. చిలుకూరుకు చెందిన విజయభార్గవ రెడ్డి, కుమ్మరి శివశంకర్ ఆధ్వర్యంలో వచ్చే నెల 18న చిలుకూరు బాలాజీ ఆలయం నుంచి శబరిమలకు చేపట్టే శ్రీహనుమధ్వజ శబరిమల మహాపాదయాత్ర పోస్టర్‌ను శనివారం బాలాజీ ఆలయం వద్ద రంగరాజన్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. కార్తిక మాసంలో 41 రోజుల పాటు కఠోరమైన అయ్యప్ప దీక్ష చేపడతారని, పాదయాత్రగా శబరిమలకు వెళ్లడం సహాసోపేతమైన నిర్ణయమని చెప్పారు. అయ్యప్ప దీక్ష పవిత్రమైనదని, అన్ని దేవుళ్లను పూజించడం ఒక ఎత్తైతే అయ్యప్పను పూజించడం మరో ఎత్తని అన్నారు. కార్యక్రమంలో అర్చకులు సురేశ్, అయ్యప్ప భక్తులు ఉమాశంకర్‌రెడ్డి, రాంచందర్ మురళి, మహేందర్‌యాదవ్, సహదేవ్‌గౌడ్, నర్సింహ గౌడ్, వెంకటేశ్ యాదవ్, ప్రవీణ్, సిద్ధు, ప్రశాంత్, శేఖర్ పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన సభ్యులు

అబ్దుల్లాపూర్‌మెట్, సెప్టెంబర్ 21 : అతి పెద్ద మార్కెట్ గడ్డిఅన్నారం వ్యవసాయ(పండ్ల) మార్కెట్ నూతన కమిటీని నియమించడానికి కృషి చేసిన వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రంగారెడ్డి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డిని శనివారం వారి కార్యాలయాల్లో చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ సీహెచ్ భాస్కర్‌చారి డైరక్టర్లతో కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు. నూతన పాలకవర్గాన్ని వారు అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు జైపాల్‌రెడ్డి, అంజయ్య, మేకం లక్ష్మి, మచ్చందర్ రెడ్డి, రఘుపతిరెడ్డి, గణేశ్‌నాయక్, నరసింహ, బండి మధుసూదన్‌రావు, నవరాజ్, గోవర్ధన్‌రెడ్డి, వెంకట్‌గుప్త, ఇబ్రహీం పాల్గొన్నారు.

మిశ్రమ పౌష్టికాహారంతో..సంపూర్ణ ఆరోగ్యం

మొయినాబాద్‌లోని కేజీబీవీ పాఠశాలలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్స్

మొయినాబాద్‌లోని కేజీబీవీ పాఠశాలలో మాట్లాడుతున్న సీడీపీఓ హెప్సీబా

మొయినాబాద్, సెప్టెంబర్ 21 : ఎదుగుతున్న కిశోర బాలికలు మిశ్రమ పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ - సీడీపీఓ హెప్సిబా, ఎంపీడీఓ సంధ్య అన్నారు. కాశీంబౌలి గ్రామ పంచాయతీ అనుబంధ గ్రామమైన నజీబ్‌నగర్‌లోని కేజీబీవీ పాఠశాలలో మండల స్థాయి పోషణ్ అభియాన్ పోషణ్ మాస కార్యక్రమాన్ని శనివారం ఐసీడీఎస్ నేతృత్వంలో నిర్వహించారు. కూరగాయలు, ఆకుకూరలు, పండ్లను స్టాల్స్ ఏర్పాటు చేసి ఐసీడీఎస్ అధికారులు, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ.. పోషక విలువలున్న ఆహార పదార్థాలు తీసుకోవాలని, వాటితోనే పోషకాలు లభిస్తాయని చెప్పారు. కిశోర బాలికలు మిశ్రమ ఆహార పదార్థాలు తీసుకుంటే పోషకాలు, మాంసకృత్తులు లభిస్తాయన్నారు. ఆహారం, ఆరోగ్యం ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటాయని, మారుతున్న కాలానికి అనుగుణంగా ఆహారంలో మార్పులు వచ్చాయని తెలిపారు. ఒకే రకమైన ఆహారం తీసుకోవడంతో అవసరమైన పోషకాలు లభించక అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా కిశోర దశలో బాలికలు మిశ్రమ ఆహారం తీసుకుంటే రక్త హీనత ఉండదని సూచించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి అన్నపూర్ణ, కేజీబీవీ ప్రత్యేక అధికారి హరిష, పంచాయతీ కార్యదర్శి కవిత, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

యువత ప్రపంచానికి నాయకత్వం వహించాలి

నందిగామ, సెప్టెంబర్ 21 : యువత ప్రపంచానికి నాయకత్వం వహించాలని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హాశాంతి వనంలో జరుగుతున్న అంతర్జాతీయ యూత్ సెమినార్‌లో శనివారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కన్హాలో మొక్కలు నాటి, ధ్యాన కేంద్రంలో ధ్యానం చేశారు. మంత్రి మాట్లాడుతూ.. ధ్యానంతో ఏకాగ్రత పెరిగి, మానసిక ప్రశంతత లభిస్తుందన్నారు. ఈ రోజు శాంతి దినోత్సవం, ప్రస్తుతం శాంతియుత జీవిత స్థిరత్వాన్ని ప్రోత్సహించడానికి యువత నాయకత్వం వహించాలన్నారు. అన్ని జాతులను ఏకం చేస్తూ ఆత్మవిశ్వాసం, శాంతికి దారిచూపిస్తున్న శ్రీరామచంద్రమిషన్ హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. యూత్ సమ్మిట్‌లో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యక్షంగా 10 వేలు, పరోక్షంగా 10 వేల మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో సమ్మిట్ కన్వీనర్ నివేదిత శ్రేయాన్స్, ప్రముఖులు సునీల్ రామ్, జన్సిపత్ లార్సన్ మార్జిన్‌రైజర్, గ్యారజ్ వ్వెన్ వోన్, తానియా మానిక్‌టాలా, హామ్‌దాన్ అల్‌షేర్, ఆర్‌సీ అగర్వాల్, మానసి జోషి, పద్రినో విలేలా క్రీడాకారులు, యువకులు రామచంద్రమిషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కన్హా ధ్యాన కేంద్రంలో ధ్యానం చేస్తున్న అభ్యసీలు, విద్యార్థులు

'మహాలక్ష్మి' పేర్లు , ఫోన్ నంబర్లు సరి చేసుకునే అవకాశం

జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్, సెప్టెంబర్ 21 : 'మహాలక్ష్మి పథకం' కింద రూ. 500 లకు వంట గ్యాస్ సిలిండర్లలో భాగంగా లబ్ధిదారులకు వారి పేర్లు, నంబర్లు సరి చేసుకునే అవకాశం కల్పిస్తునట్లు జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యానాయక్ శనివారం తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్పీజీ వినియోగదారుల వివరాల తప్పులను సవరించవలసిందిగా సంబంధిత గ్యాస్ ఏజెన్సీలకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. వినియోగదారుల పేర్లు, నంబర్లు తప్పుగా ఉన్నచో సంబంధిత గ్యాస్ ఎజెన్సీలకు ఆధార్, రేషన్ కార్డు , బ్యాంక్ పాస్ బుక్ తీసుకొని వెళ్లి ఈ - కేవైసీ నమోదు చేయించాలని తెలిపారు. తర్వాత ప్రజాపాలన సేవ కేంద్రం, వార్డుఆఫీస్ లో ఎంపీడీవోతో నమోదు చేయించుకోవాలని సూచించారు.

ఏఈఓల సమస్యలు పరిష్కరించాలి

రంగారెడ్డి కలెక్టర్ శశాంకకు వినతిపత్రం ఇస్తున్న ఏఈఓ సంఘం నాయకులు

ఇబ్రహీంపట్నం రూరల్, సెప్టెంబర్21 : వ్యవసాయ విస్తరణ అధికారుల (ఏఈఓ) సమస్యలను పరిష్కరించాలని ఏఈఓల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాలాల శ్రవణ్‌కుమార్ ఆధ్వర్యంలో రంగారెడ్డి కలెక్టర్ శశాంక, జిల్లా వ్యవసాయాధికారికి శనివారం వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు. శ్రవణ్‌కుమార్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో ఏఈఓలు పనిఒత్తిడితో సతమతమవుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం కార్యక్రమాలను వ్యయప్రయాసాలకోర్చి నిర్వహిస్తున్నామని, తమ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ముందుకురావడం లేదన్నారు. 5 నుంచి 6 రెవెన్యూ గ్రామాలు, 6500 ఎకరాల వరకు ఒక ఏఈఓ ఉండటంతో పనిభారం ఉందన్నారు. రైతుబంధు, రైతుబీమా, పీఎం కిసాన్, పంట నష్టం సర్వే, పంట కోతలు వంటి 49 రకాల పనులు రెగ్యూలర్ విధులతో చేస్తున్నామన్నారు. వీఏఏలను నియమించిన తర్వాతే డిజిటల్ క్రాప్ సర్వే చేపడుతామని తెలిపారు

ఐదేండ్ల ఇంటిగ్రేడెట్ ఎంబీఏ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 21: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో వాయిదా పడిన ఐదేళ్ల ఇంటిగ్రేడెట్ ఎంబీఏ పరీక్ష తేదీని ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17న గణేశ్ నిమజ్జనం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది. దీంతో ఆరోజు జరగాల్సిన అన్ని పరీక్షలను అధికారులు వాయిదా వేశారు. ఈ పరీక్షను తిరిగి వచ్చే నెల 16న నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష సమయం, పరీక్ష కేంద్రంలో ఎటువంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

నకిలీ ధ్రువపత్రాలతో.. భూమిని కాజేశారు

కేసు నమోదు చేసిన పోలీసులు

షాద్‌నగర్, సెప్టెంబర్21 : రియల్ దళారులు రెచ్చిపోతుంటే, అధికారాన్ని అడ్డంపెట్టుకొని పేదల సంపదను దోచేస్తున్నారు. కొందుర్గు మండలం తంగెళ్లపల్లిలో తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించి ఓ కుటుంబానికి చెందిన భూమిని కాజేసిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. తంగెళ్లపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నం. 370 లో అబ్దుల్ హుసెన్ బుక్క రైతు పేరు మీద 1.27 ఎకరాల భూమి ఉన్నది. వీరన్నపేటకు చెందిన జహంగీర్, గుర్రంపల్లికి చెందిన మాజీ ఎంపీపీ తనయుడు, కాంగ్రెస్ నాయకుడు సన్వెల్లి అంజనేయులు కలిసి అబ్దుల్ హుసేన్ బుక్క పేరు మీద నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించారు. ఆ పత్రాన్ని అడ్డుపెట్టుకొని 1.27 ఎకరాల భూమిని మహ్మద్ జహంగీర్ పేరుమీద విరాసత్ చేయించి అదే భూమిని మాజీ ఎంపీపీ తనయుడు సన్వెల్లి ఆంజనేయులు తన తండ్రి పెంటయ్య పేరున 2022లో పట్టా చేయించుకున్నాడు. ఆలస్యంగా తెలుసుకున్న అబ్దుల్ హుసేన్ బుక్క కుటుంబ సభ్యులు మహబూబ్‌నగర్ జిల్లా కావేరమ్మపేటకు చెందిన కబ్దూల్ కవీ, ఎంఏ సమ్మద్ గత జూన్ 19న కొందుర్గు తహసీల్దార్‌కు ఫిర్యాదుచేశారు. విచారణ చేసిన అధికారులు తప్పుడు ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించి భూమి కాజేశారని గుర్తించారు. బాధితులు శుక్రవారం కొందుర్గు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొందుర్గు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.